క్లుప్తంగా

కాకాణి పరామర్శ

మనుబోలు : మనుబోలుకు చెందిన వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి పెద్దమ్మ బొమ్మిరెడ్డి సరసమ్మ ఇటీవల అనారోగ్యంతో కాలం చేశారు. కాగా బుధవారం గ్రామంలో జరిగిన ఆమె ఉత్తరక్రియల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. సరసమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ బొమ్మిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, పార్టీ నేతలు బొమ్మిరెడ్డి రామసుబ్బారెడ్డి, భక్తవత్సలరెడ్డి, వెంకటరమణారెడ్డి, ధనుంజయరెడ్డి, పార్థేశ్వరరెడ్డి, చైతన్యరెడ్డి, దాసరి భాస్కర్‌గౌడ్, ఏలూరు భాస్కర్‌రెడ్డి, దేశిరెడ్డి హరనాథ్‌రెడ్డి, పార్థు, గిరి పాల్గొన్నారు.

నేడు ఎంపీ, ఎమ్మెల్యే పర్యటన

ఇందుకూరుపేట : మండలంలోని కొత్తూరు, ఇందుకూరుపేట గ్రామాల్లో రాజ్యసభ్య సభ్యుడు, వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి, కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి గురువారం ఎన్నికల ప్రచారం చేస్తారని ఇందుకూరుపేట రూరల్ బ్యాంక్ చైర్మన్ గునుపాటి సురేష్‌రెడ్డి బుధవారం తెలిపారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

పురంధరపురంలో

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : మండలంలోని పురంధరపురంలో వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి, కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రసన్నకుమార్‌రెడ్డి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల టౌన్, రూరల్ కన్వీనర్లు మల్లికార్జునరెడ్డి, సతీష్‌రెడ్డి బుధవారం తెలియజేశారు.

సర్వేపల్లికి నాలుగు నామినేషన్ల దాఖలు

వెంకటాచలం : సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి సర్వేపల్లి నియోజకవర్గానికి బుధవారం నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి. టీడీపీ అభ్యర్థిగా సోమిరెడ్డి రెండు సెట్లు, ఆయన కోడలు శృతిరెడ్డి ఒక సెట్ నామినేషన్ పత్రాలను ఆర్వో చిన ఓబులేసుకు అందజేశారు. స్వతంత్ర అభ్యర్థిగా జి.రవి ఒక సెట్ నామినేషన్ వేశారు.

వైభవంగా గ్రామోత్సవం

పొదలకూరు : మండలంలోని మొగళ్లూరు గ్రామంలో శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి సీతారాముల గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి, అమ్మవార్ల కల్యాణం కమనీయంగా జరిగింది. రెడ్డిజన సంఘం ఆధ్వర్యంలో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. బుధవారం పారువేట ఉత్సవం జరిగింది.

రైతులను ముంచింది చంద్రబాబే

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న మంత్రి కాకాణి

తోటపల్లిగూడూరు : రుణమాఫీ పేరుతో రైతులను నిలువునా ముంచింది చంద్రబాబేనని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి దుయ్యబట్టారు. మండలంలోని విలుకానుపల్లి, కొత్తపాళెం, పొట్లపూడి గ్రామాల్లో మంత్రి కాకాణి బుధవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశారని, గ్రామ సచివాలయం, వలంటీర్ వ్యవస్థతో పాలనను గ్రామస్థాయికి చేర్చినట్లు తెలిపారు. చంద్రబాబు తన హయాంలో డ్వాక్రా మహిళలను సైతం విడిచిపెట్టకుండా రుణమాఫీ పేరుతో నిలువునా ముంచాడన్నారు. వంచనే లక్ష్యంగా పాలన సాగించే చంద్రబాబు కావాలో, సంక్షేమ పాలన అందించే జగన్‌మోహన్‌రెడ్డి పాలన కావాలో ప్రజలే నిర్ణయించాలన్నారు. ఒంటరిగా పోటీ చేయలేక జనసేన, బీజేపీలతో అనైతిక పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వస్తున్న చంద్రబాబును మట్టి కరిపించాలన్నారు.

అభివృద్ధికి చిరునామా సర్వేపల్లి

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో సర్వేపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మార్చానని మంత్రి కాకాణి పేర్కొన్నారు. గడిచిన ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో సర్వేపల్లి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకుపోయానన్నారు. గ్రామాల్లో పూర్తిస్థాయిలో మౌలిక సౌకర్యాలను కల్పించి ప్రజల అవసరాలను తీర్చానన్నారు. అవసరమైన ప్రతిచోట సీసీరోడ్లు, డ్రెయిన్లు, జల్‌జీవన్ మిషన్ కింద తాగునీరు వంటి వసతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమృద్ధిగా సాగునీరు అందించామన్నారు. రైతులకు చుక్కల భూముల సమస్యను పరిష్కరించడంతో పాటు అసైన్‌మెంట్ పట్టాలను పంపిణీ చేశామన్నారు. సర్వేపల్లి ప్రజలను అన్నివిధాలా దోచుకున్న సోమిరెడ్డిని నియోజకవర్గం నుంచి తరిమి కొట్టాలన్నారు. కార్యక్రమంలో ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ చిల్లకూరు సుధీర్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు ఉప్పల శంకరయ్యగౌడ్, ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, నాయకులు ములుమూడి ప్రసన్నకుమార్‌రెడ్డి, వెలుగు ఆదిశేషయ్య, ఎర్రబోలు రమేష్, సూరకత్తి నవీన్, ఈదూరు వెంకటరమణయ్య, చిల్లకూరు ప్రసూనమ్మ, పత్తిపాటి కిశోర్, కలాం, మాబాషా తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో 150 కుటుంబాల చేరిక

- టీడీపీకి గట్టి ఎదురుదెబ్బ



వైఎస్సార్‌సీపీలో చేరిన కుటుంబాలతో మంత్రి కాకాణి

వెంకటాచలం : సర్వేపల్లి టీడీపీ అభ్యర్థిగా బుధవారం నామినేషన్ దాఖలు చేసిన రోజే సోమిరెడ్డికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మండలంలోని సర్వేపల్లి గ్రామంలో 150 కుటుంబాలు టీడీపీని వీడాయి. వీరంతా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నెల్లూరు నగరంలో కలిసి వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలతో తమ కుటుంబాలు ఎంతో లబ్ధి పొందాయని చెప్పారు. రాష్ట్రానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి సీఎం అయితే పేద కుటుంబాలు చాలా సంతోషంగా ఉంటాయని, అందువల్ల తాము వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్లు మంత్రికి తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కనుపూరు కోదండరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య, జిల్లా నాయకులు ఆరుగుంట ప్రభాకర్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా రథోత్సవం

పొదలకూరు : పట్టణంలోని శ్రీరామ మందిరంలో నవమి వేడుకల్లో భాగంగా బుధవారం రథోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. 1986లో తరుగు గురువయ్య, రామయ్య రథోత్సవాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి వారి కుటుంబ సభ్యులు నిరంతరాయంగా ప్రతి ఏటా నవమి వేడుకల సందర్భంగా రథోత్సవాన్ని జరిపిస్తున్నారు. ఈ సందర్భంగా మహిళలు కాయ కర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు తరుగు ప్రభాకర్, టి.నాగురాజు, టి.మురళీ తదితరులు పాల్గొన్నారు.

కాకాణి ఎన్నికల ప్రచారం నేడు

మనుబోలు : మండలంలోని గురివిందపూడి గ్రామంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి గురువారం ఉదయం 9 గంటలకు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ నాయకుడు మన్నెమాల సుధీర్‌రెడ్డి బుధవారం తెలిపారు. అలాగే సాయంత్రం కొమ్మలపూడి, ముద్దుమూడి, చెరుకుమూడి గ్రామాల్లో ప్రచారం సాగిస్తారని తెలియజేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బీసీల అభివృద్ధికి కృషి

ఇందుకూరుపేట: రాష్ట్రంలోని 139 బీసీ కులాల అభివృద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ డాక్టర్ ఎస్ మారేష్ ముదిరాజ్ అన్నారు. గంగపట్నంలోని చాముండేశ్వరీదేవి అమ్మవారిని బుధవారం ఆయన దర్శించుకున్నారు. అనంతరం ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ కొర్నా నారాయణరావు ఆధ్వర్యంలో ఆయనకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముదిరాజ్‌లు బీసీ-డీలో ఉండడం వల్ల విద్యా, ఉపాధిలో ఎంతో నష్టపోతున్నామని, దీనిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. బీసీ యూత్ అధ్యక్షుడు అబ్దుల్ కలాం, జిల్లా మహిళా అధ్యక్షురాలు నారాయణమ్మ, క్రాంతి, హరిప్రతాప్, మురళీ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భారీగా మద్యం స్వాధీనం

పొదలకూరు: మండలంలోని విరువూరు గ్రామంలో సెబ్ ఫ్లయింగ్ స్క్వాడ్, సెబ్, పోలీసులు, రెవెన్యూ సిబ్బంది సంయుక్తంగా బుధవారం దాడులు నిర్వహించి అక్రమంగా నిల్వ చేసిన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పొదలకూరు సెబ్ సీఐ వెంకట్రావు కథనం మేరకు.. సెబ్ ఫ్లయింగ్ స్క్వాడ్‌కు అందిన సమాచారం మేరకు గ్రామంలోని రైస్‌మిల్లు వెనుక పొట్టులో దాచిపెట్టిన 55 కేసుల (2,649 బాటిళ్లు) మద్యంను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మిల్లు వాచ్‌మన్ పెంచలయ్యను అదుపులోకి తీసుకున్నారు.

మేలు చేశాం.. ఆశీర్వదించండి



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

కోవూరు : 'ఈ ఐదేళ్లలో అన్నివర్గాలకు మేలు చేశాం.. మరింత మేలు జరగాలంటే వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించండి' అని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కోరారు. మండలంలోని లేగుంటపాడు, పోతిరెడ్డిపాళెం గ్రామాల్లో ఆయన బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు, వైఎస్సార్‌సీపీ నేతలు ఎమ్మెల్యే ప్రసన్నకు ఘన స్వాగతం పలికారు. మన్నేపల్లి శరత్ ఆధ్వర్యంలో దాదాపు మూడు కిలోమీటర్ల మేర బైక్ ర్యాలీ జరిగింది. ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, ఇవి ప్రతి కుటుంబానికి అందుతున్నట్లు తెలిపారు. గతంలో చంద్రబాబు ఇష్టానుసారంగా హామీలు ఇచ్చి ఒక్కటీ నెరవేర్చిన దాఖలాలు లేవని గుర్తుచేశారు. ప్రతిపక్ష నేతలు ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నాయని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వలంటీర్ల ద్వారా పేదలకు ఎంతో మేలు జరుగుతుంటే చంద్రబాబు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి వృద్ధులకు పింఛన్లు అందకుండా చేశారన్నారు. అలాంటి వ్యక్తికి ఓటు వేస్తే ఇప్పుడు అందుతున్న సంక్షేమ పథకాలను నిలిపివేస్తాడన్నారు. ఈ ఐదేళ్లలో లేగుంటపాడులో రూ.కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరిగినట్లు తెలిపారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందినట్లు తెలియజేశారు. వేమిరెడ్డి దంపతులకు పేదలంటే పడదని, గతంలో సంక్షమ పథకాల గురించి చులకనగా మాట్లాడినట్లు పేర్కొన్నారు. కోవూరు ప్రజలు గతంలో అనేక సార్లు కోటీశ్వరులను తరిమికొట్టారని, మరోసారి అదే జరగాలని తెలిపారు. ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తొలుత పలువురు నాయకులు, రాజీనామా చేసిన వలంటీర్లు వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో డీఏఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, జెడ్పీటీసీ శ్రీలత, గునపాటి ప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులురెడ్డి, జెట్టి శ్యామ్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, మిత్రారెడ్డి, సుబ్బారెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, ప్రసాద్, సురేష్, కాలేషా, సుజాతమ్మ, జగన్, జగ్గయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రసన్నను గెలిపిస్తే మంత్రయ్యే ఛాన్స్

- ఎంపీ విజయసాయిరెడ్డి

కోవూరు నియోజకవర్గాన్ని సర్వతోముఖాభివృద్ధి చేస్తున్న ప్రసన్నకుమార్‌రెడ్డిని మరోసారి గెలిపించుకోవాలని ఎంపీ వేణుంబాక విజయసాయిరెడ్డి ప్రజలను కోరారు. ఇందుకూరుపేట మండలం గంగపట్నం వేదికగా ఆయన మాట్లాడారు. గత ఐదేళ్లలో కోవూరు నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే ప్రసన్న ఎంతో అభివృద్ధి చేశారని, వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపిస్తే మంత్రివర్గంలో ప్రసన్నకు స్థానం దక్కుతుందని వెల్లడించారు. ఆయన్ను మంత్రిని చేసుకునే బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన తప్పనిసరి

- పోర్టు సీఈఓ జీజే రావు



మాట్లాడుతున్న సీఈఓ జీజే రావు

ముత్తుకూరు : రహదారి భద్రతపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జీజే రావు పేర్కొన్నారు. కృష్ణపట్నంలోని పోర్టు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సుకు సీఈఓ ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. అదాని కృష్ణపట్నం పోర్టు, అదాని ఫౌండేషన్, అదాని స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో పోర్టు చుట్టుపక్కల గ్రామాల్లో 62 మంది వలంటీర్లను ఎంపిక చేసి రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలన్నారు. హెల్మెంట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. వలంటీర్లు ఆయా గ్రామాల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాల్సిందిగా తెలియజేశారు. కార్యక్రమంలో పోర్టు సిబ్బంది వెంకటేష్ భాస్కర్, రాజేష్‌రంజన్, మృత్యుంజయరావు, సెల్వరాజ్, కల్యాణ్, రమేష్‌బాబు, ఆలీ, సాహుల్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఎవరూ ఆపలేరు



విడవలూరు: మహిళను ఓటు అభ్యర్థిస్తున్న రజత్‌కుమార్‌రెడ్డి



పొదలకూరు : ఇంటింటి ప్రచారంలో పూజిత

విడవలూరు : రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపును ఎవరూ ఆపలేరని పార్టీ కోవూరు యువజన విభాగం అధ్యక్షుడు నల్లపరెడ్డి రజత్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఊటుకూరు గ్రామంలో ఆయన బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందాయని, అందువల్లే కోవూరు నియోజకవర్గంలో ఏ గడపకు వెళ్లినా ప్రజలు వైఎస్సార్‌సీపీని ఆదరిస్తున్నారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల గౌరవాధ్యక్షుడు కాటంరెడ్డి నవీన్‌రెడ్డి, పార్టీ నేతలు పొన్నాల కృష్ణారెడ్డి, లేబూరు రమేష్‌బాబు, కొండూరు సాగర్‌రెడ్డి, కోమిట్ల రమణారెడ్డి, కొండూరు శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి

పొదలకూరు : తన తండ్రి చేసిన అభివృద్ధిని చూసి ఓటేయాల్సిందిగా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె పూజిత పేర్కొన్నారు. మండలంలోని తాటిపర్తి, నల్లపాళెం గ్రామాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాటిపర్తి పంచాయతీలో వైఎస్సార్‌సీపీ పటిష్టంగా ఉందన్నారు. తన తండ్రిని, పార్టీని అభిమానించే వారు ఉన్నంత వరకు ఇక్కడ ఓట్లు తగ్గే పరిస్థితి ఉండదన్నారు. తొలుత ఆమెకు నాయకులు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో పాములూరు లచ్చారెడ్డి, పలుకూరు పోలిరెడ్డి, నంది శ్రీనివాసులురెడ్డి, పి.నారాయణరెడ్డి, ఆముదం సుధాకర్‌రెడ్డి, కొమర రమణయ్య, హజరత్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- పట్టణంలోని పద్మావతినగర్, వినాయకమాన్యం, శ్రామికనగర్, వెంకటేశ్వరనగర్(తోకంచి)లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి బావ దేవిరెడ్డి రాఘవరెడ్డి, వాకాటి ద్వారకానాథ్‌రెడ్డి ఇంటింటికీ తిరిగి ఐదేళ్ల అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. వారి వెంట వైస్ ఎంపీపీ సోమా అరుణ, సర్పంచ్ చిట్టెమ్మ, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి, వార్డుసభ్యులు పద్మావతి, హేమంత్, మూలి సతీష్‌రెడ్డి, అంజాద్, మూర్తి, సోమా భాస్కర్, ఎస్.పెంచలయ్య, ఎం.శేఖర్‌బాబు, ఎం.శివశంకర్, ఎం.రమణారెడ్డి, నర్ల వేమారెడ్డి, ఎం.జనార్దన్, నోటి వెంకటేశ్వర్‌రెడ్డి, వాకాటి శివప్రసాద్‌రెడ్డి, వెంకీ, ఎల్.ఆనందరావు, బి.భారతమ్మ, ఖాదర్ పాల్గొన్నారు.

మంత్రి కాకాణి విజయం తథ్యం

తోటపల్లిగూడూరు : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి హ్యాట్రిక్ విజయం తథ్యమని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు ఉప్పల శంకరయ్యగౌడ్ పేర్కొన్నారు. మండలంలోని పాపిరెడ్డిపాళెం పంచాయతీలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మేలు చేసే వైఎస్సార్‌సీపీకి ప్రజలు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో పేడూరు సొసైటీ డైరెక్టర్ తిరువళ్లూరు ఈశ్వరయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు టి.వెంకటేశ్వర్లు, దద్దోలు వెంకటకృష్ణయ్య, నెల్లూరు లక్ష్మణ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



తోటపల్లిగూడూరు : పాపిరెడ్డిపాళెంలో..



పొదలకూరు : పద్మావతినగర్‌లో..



పొదలకూరు : వెంకటేశ్వరనగర్‌లో..